వరంగల్ వాయిస్
Evening Daily
www.warangalvoice.net
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 249
శనివారం | 06 ఏప్రిల్ 2024 | పేజీలు : 08 | వెల రూ. 5



8లో

## జనజాతర సక్సెస్

మెనిఫెస్టోను విడుదల చేసిన రాహుల్ గాంధీ

భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు



# అభ్యర్థి ఎవరు..?

**బీఆర్ఎస్‌లో కొనసాగుతున్న ఉత్కంఠ**

కడియం కావ్య నిరాకరించడంతో ఎటూ తేల్చని పార్టీ

**అభ్యర్థుల ప్రకటనలో ముందున్న కాంగ్రెస్, బీజేపీ**

తెర మీదికి పెద్ది స్వప్న పేరు

**ఉద్యమ కారులకు ఇవ్వాలంటున్న జనం**

వరంగల్ లోక్‌సభ బరిలో నిలిచే భారత రాష్ట్ర సమితి అభ్యర్థిపై ఉత్కంఠ కొనసాగుతోంది. పార్లమెంట్ ఎన్నికల సన్నద్ధత, కార్యాచరణపై బీఆర్ఎస్ అధిష్ఠానం స్తబ్దుగా ఉండడం కేడర్‌ని అయోమయానికి గురిచేస్తోంది. మరో 10 రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో ఇప్పటికీ పార్టీ అభ్యర్థిని ఖరారు చేయకపోవడంపై పార్టీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా తొలుత కడియం శ్రీహరి కూతురు కడియం కావ్యకు టికెట్ కేటాయించగా.. ఆమె బీఆర్ఎస్ అధిష్ఠానానికి భారీ షాక్ ఇచ్చి కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ తెచ్చుకున్నారు. దీంతో గులాబీ పార్టీ లీడర్లు కంగు తిన్నారు. కొత్త అభ్యర్థి కోసం వెతుకులాట ప్రారంభించారు. అయితే ఉద్యమ కారులకు టికెట్ కేటాయించడంద్వారా వారికి పార్టీలో సముచిత గౌరవం కల్పించినట్లవుతుందన్న భావన వ్యక్తమవుతోంది. కొత్తగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి భార్య పెద్ది స్వప్న పేరు తెర మీదికి వచ్చింది. ఇప్పటికే పలువురి పేర్లు నెట్టింట వైరల్ అవుతున్నా అధిష్ఠానం మాత్రం అధికారికంగా ఇంకా ఎవరిని ప్రకటించలేదు.

- వరంగల్ వాయిస్, వరంగల్

వివరాలు 2లో..



2లో

## ఘనంగా టిఫిన్ బైఠక్

ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్ నినాదంతో ముందుకు

హాజరైన బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్

ఘనంగా ఆవిర్భావ దినోత్సవం



6లో

## స్కూళ్ల అభివృద్ధే అమ్మ ఆదర్శ కమిటీల లక్ష్యం

కలెక్టర్ పి.ప్రావీణ్య

కమిటీ విధి విధానాలపై దిశా నిర్దేశం



8లో



## రైతుల పక్షాన పోరాడుతాం

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

బీఆర్ఎస్ రైతు దీక్ష విజయవంతం

నియోజకవర్గాల్లో స్తంభించిన రాకపోకలు

# అభ్యర్థి ఎవరు..?






**బీఆర్ఎస్‌లో కొనసాగుతున్న ఉత్కంఠ**

**కడియం కావ్య నిరాకరించడంతో ఎటూ తేల్చని పార్టీ**

**అభ్యర్థుల ప్రకటనలో ముందున్న కాంగ్రెస్, బీజేపీ**

**తెర మీదికి పెద్ది స్వప్న పేరు**

**ఉద్యమ కారులకు ఇవ్వాలంటున్న జనం**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** భారత రాష్ట్ర సమితి టికెట్ పై వరంగల్ పార్లమెంట్ బరిలో నిలిచే అభ్యర్థిపై ఉత్కంఠ కొనసాగుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో మాదిరిగానే లోక్ సభ ఎన్నికల్లో కూడా పోటీ చేసే అభ్యర్థులను కేసీఆర్ అందరికంటే ముందుగానే ప్రకటించినప్పటికీ వరంగల్ టికెట్ దక్కించుకున్న కడియం శ్రీహరి కూతురు కడియం కావ్య బీఆర్ ఎస్ కు భారీ షాక్ ఇచ్చింది. ఎన్నో అవాంతరాలు ఎదురైనప్పటికీ శ్రీహరి పట్టుబట్టి కావ్యకు టికెట్ ఇప్పించుకోవడంలో విజయం సాధించారు. టికెట్ కేటాయించిన వెంటనే తన తండ్రితో కలిసి కావ్య కేసీఆర్, కేటీఆర్ లను కలిసి తన విజయాన్ని కానుకగా ఇస్తానంటూ ప్రకటించారు. అయితే కావ్యకు టికెట్ కేటాయించడాన్ని పార్టీలోని చాలా వర్గాలు వ్యతిరేకించాయి. ప్రాథమిక సభ్యత్వం కూడా లేని ఆమెకు టికెట్ ఎలా కేటాయిస్తారంటూ మండి పడ్డారు. అమె అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకోవాలని లేకుంటే ఓడించి తీరుతామంటూ పలు జేఏసీ బాహాటంగానే ప్రకటించాయి.

## బీఆర్ఎస్‌కు షాక్..

టికెట్ దక్కించుకున్న కడియం కావ్య బీఆర్ఎస్ కు భారీ షాక్ ఇచ్చింది. బీఆర్ఎస్ టికెట్‌ను నిరాకరిస్తూ కేసీఆర్ కు లేఖ రాశారు. ఇదిలా ఉండగా ఓడిపోయే పార్టీ నుంచి పోటీ చేయడం ఎందుకనే టికెట్ నిరాకరించామంటూ కడియం శ్రీహరి ప్రకటించారు. దీంతో కడియం శ్రీహరిపై పార్టీ శ్రేణులు ఒక్క సారిగా విరుచుకుపడ్డారు. ఆయన తీరును ఎండగడుతూ ప్రకటనలు చేశారు. పలు ప్రాంతాల్లో ఆయన దిష్టి బొమ్మలను దహనం చేశారు. పదవులు అనుభవించి పార్టీకి ద్రోహం చేశారంటూ దుమ్మెత్తి పోశారు.

## ఉద్యమ కారులకు టికెట్ ఇవ్వాలి..

అయితే టీఆర్ ఎస్ ఆవిర్భావం నుంచి పార్టీకోసం కష్టపడి పనిచేసేన ఉద్యమ కారులకు టికెట్ కేటాయించి న్యాయం చేయాలన్న డిమాండ్ పెరుగుతోంది. ఇందుకోసం పలువురు ఉద్యమ కారులు ఇప్పటికే టికెట్ కోసం పార్టీకి దరఖాస్తు చేసుకున్నారు. టికెట్ కేటాయిస్తే విజయం సాధిస్తామన్న ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## ఆశావహుల్లో టెన్షన్..

వరంగల్ పార్లమెంట్ టికెట్ ఆశిస్తున్న పార్టీ శ్రేణుల్లో ఉత్కంట నెలకొంది. ఉద్యమ కారులకు టికెట్ కేటాయిస్తారా..లేక మరెవరికైనా టికెట్ కేటాయిస్తారన్న అయోమయం నెలకొంది. అయితే ఉద్యమ కారులతోపాటు పలువురు టికెట్ కోసం తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. పెద్ది స్వప్న, బైరి నిరంజన్, బొడె డిన్న, బి.వీరేంద్ర, జోరిక రమేష్, చింతల యాదగిరి తదితరుల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. అయితే కడియం కావ్యకు చెక్ పెట్టాలంటే స్టేషన్ ఘన్ పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యకు వరంగల్ టికెట్ కేటాయిస్తే ఎలా ఉంటుందని పార్టీ భావిస్తున్నట్లు సమాచారం. అయితే రాజయ్య గతంలోనే బీఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసినందున ఆయనకు ఎట్టి పరిస్థితిలో టికెట్ ఇవ్వరంటూ ప్రచారం సాగుతోంది.



## వరంగల్‌కు ప్రత్యేక గుర్తింపు..

రాష్ట్ర రాజకీయాల్లో వరంగల్ లోక్‌సభ స్థానంకు ప్రత్యేక గుర్తింపు ఉంది. 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ముఖాముఖి పోటీ జరిగింది. టీఆర్ఎస్ అభ్యర్థి పసునూరి దయాకర్ 3,50,298 ఓట్ల అత్యధిక మెజార్టీతో విజయం సాధించారు. దయాకర్ కు మొత్తం 6,12,498 ఓట్లు సాధించగా ఆయన ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీకి చెందిన దొమ్మాటి సాంబయ్య పై విజయం సాధించారు. దొమ్మాటి సాంబయ్యకు 2,62,200 ఓట్లు పోలయ్యాయి. 2019లో జరిగిన ఎన్నికల్లో 63.65 పోలింగ్ శాతం నమోదైంది. 2024లో ఎన్నికలు మరింత హోరాహోరీగా జరిగే అవకాశాలున్నాయి. అయితే ఈ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా ఆరూరి రమేష్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా డాక్టర్ కడియం కావ్య బరిలో ఉన్నారు.

# ఘనంగా టిఫిన్ బైఠక్

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడి ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ సూచనల మేరకు 34వ డివిజన్ అధ్యక్షుడు మొహమ్మద్ రఫీ, బూత్ అధ్యక్షురాలు మార్త ఉషారాణి ఆధ్వర్యంలో టిఫిన్ బైఠక్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా గంట రవికుమార్ తన ఇంటిపై బీజేపీ జెండా ఎగురవేశారు. అనంతరం 34వ డివిజన్ లో పోలింగ్ స్టేషన్ వద్ద ఉన్న ఓ ఇంట్లో.. బూత్ అధ్యక్షులు, బూత్ కమిటీ సభ్యులతో కలిసి టిఫిన్ బైఠక్ నిర్వహించారు. ఈ సందర్భంగా గంట రవికుమార్ మాట్లాడుతూ.. ప్రతి పోలింగ్ బూత్‌లో 370కి తగ్గకుండా ఓట్లు సాధించాలని బూత్ కమిటీలకు, కార్యకర్తలకు సూచించారు. ఫిర్ ఏక్‌బార్ నరేంద్రమోడీ సర్కార్ నినాదంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో 52 శాతానికి పైగా ఓటుశాతం బీజేపీకి పడేలా శ్రమించాలన్నారు. దేశంలో బీజేపీ 400 సీట్లు గెలుచుకునేందుకు మన వంతు బాధ్యతగా పని చేయాలని గంట రవికుమార్ పిలుపునిచ్చారు. బీజేపీ గెలిచే స్థానాల్లో వరంగల్ పార్లమెంట్ కూడా ఉండాలని అందుకు ప్రతీ కార్యకర్త శ్రమటోడ్చాలన్నారు. భారతీయ జనతా పార్టీ 1980 ఏప్రిల్ 6న ఆవిర్భవించిందని, 44 ఏండ్ల కిందట కొద్దిమందితో ఏర్పడిన పార్టీ ఇప్పుడు ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలున్న స్థాయికి ఎదిగిందని చెప్పారు. తెలంగాణలో బీఆర్ఎస్ మునిగిపోతున్న పార్టీ అనీ, కాంగ్రెస్ పట్ల ప్రజల్లో ఆగ్రహం పెరిగిందన్నారు. అనంతరం బీజేపీ సీనియర్ నాయకులను సన్మానించారు. సాంస్కృతిక జాతీయ వాద గొంతుకగా..అంత్యోదయ ఆశయాల అంతిమ లక్ష్యంగా..దేశ ప్రయోజనాల ఆచరణే ప్రాణ సమానంగా.. వందే మాతర భారత గుండె సవ్వడిగా.. ఈ దేశాన్ని ముందుకు నడిస్తున్న బిజెపి నాయకులకు, కార్యకర్తలకు, మద్దతుదారులకు, అభిమానులకు భారతీయ జనతా పార్టీకి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ 34వ డివిజన్ కాంటెస్ట్ అభ్యర్థి బైరి శ్యాంసుందర్, శక్తికేంద్ర ఇంచార్జి గంట వేణు, బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.







## సీకెఎం కళాశాల పరిధిలో..

భారతీయ జనతా పార్టీ కేంద్ర, రాష్ట్ర నాయకత్వ ఆదేశాల మేరకు దేశం అంతట పోలింగ్ బూత్ స్థాయిలోని బూతులను సమీక్షిస్తూ టిఫిన్ బైఠక్ కార్యక్రమాన్ని దేశమంతా నిర్వహించాలని ఆదేశించడం జరిగింది. అందుకు అనుగుణంగా సీకేఎం కళాశాల పరిధిలో 22,23,24 వ బూతులలో జరిగిన టిఫిన్ బైఠక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గ బీజేపీ నాయకులు డాక్టర్ వన్నాల వెంకటరమణ ముఖ్య అతిథిగా వచ్చేశారు. ఈ కార్యక్రమంలో తాబేటి వెంకట్ గౌడ్, కాసు శిల్ప, జన్ను సుబ్రహ్మణ్యం, విప్పా సుధాకర్, హనుమంత్ శర్మ, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుసుమ సతీష్ ఆధ్వర్యంలో..

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు ఆధ్వర్యంలో టిఫిన్ బయటకు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సతీష్ బాబు మాట్లాడుతూ నరేంద్ర మోడీ అధికారికంలోకి వచ్చాక కేంద్ర ప్రభుత్వఆవాస్ యోజన కింద అనేక మందికి గృహ వసతి కల్పించామన్నారు. వీధి వ్యాపారుల కోసం ముద్ర లోన్ ద్వారా వారికి సాయం అందించి వారి పేదరికం తీర్చామన్నారు. గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద ఉచిత రేషన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. పార్లమెంట్ ఎలక్షన్ లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పి కేంద్ర ప్రభుత్వమైన నరేంద్ర మోడీ గారికి ఓటు వేసి మీరు కాంగ్రెస్ ఓటుతో బుద్ధి చెప్పాలని కుసుమ సతీష్ బాబు కోరారు.

# తాళ్ల పద్మావతి విద్యార్థినికి సీవీ రామన్ యువ మేధావి అవార్డు



**వరంగల్ వాయిస్, కాజీపేట :** కాజీపేట, సోమిడిలోని తాళ్ల పద్మావతి ఒలింపియాడ్ పాఠశాల విద్యార్థినికి "సీవీ రామన్ యువ మేధావి అవార్డు" లభించిందని తాళ్ల పద్మావతి సంస్థల చైర్మన్ తాళ్ల మల్లేశం తెలిపారు. హైదరాబాద్‌లోని సుచిర్ ఇండియా ఫౌండేషన్ నిర్వహించిన టెస్ట్‌లో అద్భుత ప్రదర్శన చేసినందుకు గాను విద్యార్థిని మనోరితకు "సర్ సి వి రామన్ యువ మేధావి అవార్డు" లభించిందన్నారు. హైదరాబాద్‌లోని సత్యసాయి కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్ ఆమెకు ఈ అవార్డును అందజేశారని తెలిపారు. తాళ్ల పద్మావతి సంస్థల చైర్మన్ తాళ్ల మల్లేశం, సిబ్బంది అందరి మార్గదర్శకత్వంలో మనోరిత చేస్తున్న ప్రయత్నాలను అభినందించారు. విద్యార్థులను ప్రపంచవ్యాప్తంగా సమర్థులుగా మార్చడానికి పాఠశాల ప్రమాణాలు నిరంతరంగా అప్‌గ్రేడ్ అవుతున్నాయని పునరుద్ఘాటించారు.

# ఆర్ఎంపీ, పీఎంపీల సమస్యలు పరిష్కరించాలి



**వరంగల్ వాయిస్, మల్హర్ :** ప్రభుత్వం వెంటనే ఆర్ఎంపీ, పీఎంపీల సమస్యలను పరిష్కరించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం భూపాలపల్లి జిల్లా ఇంఛార్జి విజ్జగిరి సమ్మయ్య డిమాండ్ చేశారు. శనివారం ఆయన కొయ్యూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఆర్ఎంపీ, పీఎంపీల కృషి మరువలేనిదన్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో గ్రామ స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి వారికి తక్కువ ఖర్చులో వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందారని వారి సేవలను కొనియాడారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వారిని గ్రామీణ వైద్యులుగా గుర్తించి గౌరవ వేతనంతో పాటు మెడికల్ షాప్ కోసం సబ్సిడీ రుణాలు, హెల్త్ కార్డ్ లు మంజూరు చేయాలని వారు కోరారు.

# మాదారపు వాణిశ్రీకి రాష్ట్ర స్థాయి బహుమతి




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** భవిష్యత్ తరాలకు పర్యావరణ స్పృహ కలిగించేందుకు "బాల చెలిమి" బాలల పత్రిక సంపాదకుడు మణికొండ వేదకుమార్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో పర్యావరణ కథల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో చిరకాలం నుంచి బాల సాహిత్యంలో అనుక్షణం పాటు పడుతూ ఇప్పటికే అనేక బాల సాహితీ గ్రంథాలు రచించి వెలువరించిన ప్రముఖ రచయిత్రి, కవయిత్రి, గేయ రచయిత్రి, బాల సాహితీ వేత్త, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డ్ గ్రహీత మాదారపు వాణిశ్రీ కథ "క్రాంతి మేఘాలు" బహుమతి పొందిన కథగా ఎంపికైంది. పోటీకి వందల కథలు రాగా అందులో హనుమకొండ జిల్లాలోని మాదారపు వాణిశ్రీ కథ ఉత్తమ కథగా ఎంపిక కావడం విశేషం. ఈ సందర్భంగా నిన్న సికింద్రాబాదులోని డెక్కన్ ప్రెస్-బాల చెలిమి కార్యాలయంలో జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో మాదారపు వాణిశ్రీ నగదు పారితోషికం, ప్రశంసాపత్రం, బాల చెలిమి వారి పుస్తకాలు అందుకున్నారు. వారిని సాహితీ ప్రముఖులు, సాహితీ మిత్రులు, బంధుమిత్రులు అనేకులు ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో చిల్డ్రన్స్ ఎడ్యేకేషన్ అకాడమీ చైర్మన్, బాల చెలిమి, దక్కన్ లాండ్ మాసపత్రిక సంపాదకుడు మణికొండ వేదకుమార్, కన్వీనర్ గరిపల్లి అశోక్, బాల సాహితీ వేత్తలు చొక్కాపు వెంకటరమణ, వేదాంత సూరి, వీఆర్ శర్మ, కన్నెగంటి అనసూయ, ఎస్.రఘు తదితరులు పాల్గొన్నారు.

# ఆఖరి మజిలీకి అడ్డంకులు ఎన్నో..

## పది కిలో మీటర్ల దూరంలో శ్మశాన వాటిక
## మానేరు నదిలో అంత్యక్రియల నిర్వహణ
## కుంభం మాటు దాటేందుకు కష్టాలు



**వరంగల్ వాయిస్, మల్హర్ :** మనిషి ఆఖరి మజిలీకి సరైన రహదారి లేక కుంభంపల్లి గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వివరాల్లోకి వెళ్తే మండలంలోని కొండంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని కుంభంపల్లి గ్రామంలో సుమారు 40 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. మనిషి ఆఖరి మజిలీ కష్టాలు తీర్చడానికి గత ప్రభుత్వం సుమారు రూ.12 లక్షల రూపాయలతో కొండంపేట గ్రామ సమీపంలో శ్మశాన వాటిక నిర్మించింది. కానీ, కుంభంపల్లి గ్రామం గ్రామ పంచాయతీకి 10 కిలో మీటర్ల దూరంలో ఉండటంతో గ్రామంలో ఎవరైనా చనిపోతే వారిని శ్మశాన వాటికకు తీసుకువెళ్లడం గ్రామ ప్రజలకు తలకు మించిన భారంగా మారుతోంది. ఒక వేళ వ్యయ ప్రయాసల కోర్చి వెళ్దామంటే వల్లెంకుంట, కొయ్యూరు, ఎడ్లపల్లి



ఎక్స్ రోడ్ మీదుగా మూడు గ్రామాలు దాటి కొండంపేట శ్మశాన వాటికకు వెళ్లాల్సి ఉంటుంది. దీంతో ఇబ్బందుల దృష్ట్యా గత కొన్ని సంవత్సరాలుగా కుంభంపల్లి గ్రామంలో ఎవరైనా చనిపోతే గ్రామ సమీపంలో కిలో మీటర్ దూరంలో ఉన్న మానేరు నదిలో అంత్య క్రియలు నిర్వహిస్తున్నారు. గ్రామం నుంచి మానేరు నదికి వెళ్లే మధ్యలో కుంభం మాటు ఉండటంతో చనిపోయిన వ్యక్తి ని నిలువెత్తు నీళ్ల నుంచి ప్రాణాలకు తెగించి తీసుక వెళ్లవలసి వస్తుందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుంభం మాటుపై కల్వర్టు నిర్మిస్తే గ్రామ ప్రజల ఇబ్బందులు తీరుతాయని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

### కల్వర్టు నిర్మాణానికి మంత్రి హామీ..

గత సంవత్సరం నవంబర్ లో ఎన్నికల ప్రచారానికి వచ్చిన మంథని ఎమ్మెల్యే, మంత్రి శ్రీధర్ బాబుకు గ్రామ ప్రజలు, స్థానిక ఎంపీటీసీ ఏనుగు నాగరాణి తమ ఇబ్బందుల గురించి తెలుపగా వారు సానుకూలంగా స్పందించి కుంభం మాటుపై కల్వర్టు నిర్మాణానికి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అధికారులు స్పందించి మాటుపై కల్వర్టు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి గ్రామ ప్రజల ఇబ్బందులు తీర్చాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# క్యాడర్ చెప్పేది బీఆర్ఎస్ పట్టించుకోవటం లేదు

## అందుకే పార్టీ మారా.. మున్సిపల్ వైస్ చైర్మన్ కోటిలింగం



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** గత 25 సంవత్సరాలుగా తనను నమ్మిన ప్రజలు పదవులు అందించి ప్రజాసేవ చేయాలనే కోరిక మేరకు తను రాజకీయాల్లో ఉన్నానని మున్సిపల్ వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం అన్నారు. పారాచ్యూట్ లీడర్ లాగా ఎక్కడపడితే అక్కడ వాలి, పొర్లి పొర్లి దండాలు పెట్టి, అక్రమ వ్యాపారాల కోసమో, పదవీ వ్యామోహంతో రాజకీయాలలో రాలేదన్నారు. అతి చిన్న వయసులోనే టీడీపీలో చేరి డోర్నకల్ ప్రజల ఆశీసులతో సర్పంచ్ గా గెలిచి సమర్దవంతంగా బాధ్యతలు నిర్వహించానని గుర్తు చేశారు. రాజకీయ సమీకరణాలు జరుతున్న నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరి తన సతీమణి స్వరూప జడ్పీటీసీగా గెలిపించుకున్నానని వివరించారు. అప్పటి రాష్ట్ర కీలక నాయకుడు తమ పార్టీలోకి వస్తే రూ.40 లక్షలతో పాటు షిఫ్ట్ కారు ఆశచూపినా రెడ్యానాయక్ ను వీడలేదన్నారు. కమిషన్ల కోసం కకుర్తి పడక కాంట్రాక్టర్ అనే తన వృత్తి ద్వారా జీవనం వెళ్లతీసానని తెలిపారు. క్రింది స్థాయి నాయకులు, కార్యకర్తలు చెప్పేది పార్టీ పెద్దలు గ్రహించకపోవడం, ప్రజల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం పట్ల అనిశ్చితి నెలకొనడం వల్ల కాంగ్రెస్ పార్టీ ప్రజలు కోరుకున్న పాలన అందిస్తుందని ఆశించి అందులో చేరానే తప్ప స్వలాభం కోసం చేరలేదన్నారు

# బాబు రావుకు దొమ్మటి సాంబయ్య పరామర్శ



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణానికి చెందిన సోమనాథ్ చిట్ పండ్ ఎండీ దూమల బాబు రావు క్రిమి సంహారక మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా అతడిని కుటుంబ సభ్యులు ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న క్రమంలో రాష్ట్ర టీపీసీసీ ఉపాధ్యక్షుడు దొమ్మటి సాంబయ్య బాధితుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని, వేధింపులకు పాల్పడ్డ వారిపై న్యాయపరంగా చర్య తీసుకుంటామన్నారు. అనంతరం డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు పరకాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ తో పాటు ఉపాధ్యక్షులు సురా సతీష్, ఉంటే శ్రవణ్, ప్రధాన కార్యదర్శి చందుపట్ల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మంద నాగరాజు, గొట్టే రమేష్, గోవింద సురేష్, సీనియర్ నాయకులు చిన్నాల గోనాథ్. బండారు కృష్ణ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో రైతులకు తీవ్ర అన్యాయం

## ఎంపీ వద్దిరాజు రవిచంద్ర




**వరంగల్ వాయిస్, ఖమ్మం :** కాంగ్రెస్ పాలనలో రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతున్నదని, వ్యవసాయ రంగం సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నదని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర ఆవేదన వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పిలుపు మేరకు ఎంపీ రవిచంద్ర లోక్ సభలో బీఆర్ఎస్ పక్ష నేత నామ నాగేశ్వరరావుతో కలిసి ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరు, వైరాలలో శనివారం "అన్నదాతకు అండగా రైతు భరోసా దీక్ష"లలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు,ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేకపోతున్నదని విమర్శించారు. వ్యవసాయ పంపుసెట్లు, గృహ వినియోగదారులకు 24గంటలు నాణ్యమైన కరెంట్ సరఫరా చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఎంపీ వద్దిరాజు వివరించారు. కల్లూరులో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య నేతృత్వంలో వైరాలో మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్ లాల్ ఆధ్వర్యంలో జరిగిన దీక్షలకు రైతులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. రాజ్యసభకు తిరిగి ఎన్నికైన రవిచంద్రను పలువురు ప్రముఖులు కలిసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

వరంగల్ వాయిస్ Evening Daily
శనివారం 06, ఏప్రిల్ 2024
www.warangalvoice.net

# ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

**వరంగల్ వాయిస్, తొర్రూరు :** భారతీయ జనతాపార్టీ ( బీజేపీ) 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ ముఖ్య అతిథిగా హాజరై బీజేపీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటల్ బిహారీ వాజపేయి, లాల్ కృష్ణ అద్వానీ నాయకత్వంలో 1980లో ఏప్రిల్ 6న బీజేపీ ఆవిర్భావం జరిగిందని, అతి తక్కువ సమయంలో దేశంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించి నేడు 14 కోట్ల మంది సభ్యులతో ప్రపంచంలో అతి పెద్ద పార్టీగా బీజేపీ ఎదిగిందని తెలిపారు. మిత్ర పక్షాలతో కలిపి దేశవ్యాప్తంగా 25రాష్ట్రాల్లో అధికారంలో ఉందని, 303 మంది పార్లమెంటు సభ్యులు, మిత్ర పక్షాలతో కలిపి 343 మంది ఎంపీలతో నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్రంలో బీజేపీ అధికారంలో కొనసాగుతుందని తెలిపారు. ఇప్పటికే వరుసగా రెండు పర్యాయాలు విజయవంతంగా పూర్తి చేసి ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రాబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశం ఫస్ట్ పార్టీ నెక్స్ట్ అంటూ దేశ హితం కోసం పని చేసే ఏకైక పార్టీ బీజేపీ అని తెలిపారు. సబ్ కా సాత్ సభ్ కా వికాస్ అనే నినాదంతో సమాజంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం క్రృషి చేస్తున్న పార్టీ బీజేపీ అని తెలిపారు. వరంగల్ పార్లమెంటు అభ్యర్థి అరూరి రమేష్ ను అత్యధిక మెజారిటీతో



గెలిపించి ప్రధాని నరేంద్ర మోడీకి కానుకగా అందించేందుకు బీజేపీ శ్రేణులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జాతీయ పార్టీ పిలుపు మేరకు బూత్ కమిటీ సభ్యులు, అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా, మండల, శక్తి కేంద్రం ఇంచార్జిలు, మండలంలోని వివిధ మోర్చాల బాధ్యులు అందరూ కలిసి టిఫిన్ బైఠక్ లో పాల్గొని బూత్ వారీగా సమీక్ష, ప్రణాళిక సిద్ధం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర, జిల్లా, మండల, శక్తి కేంద్రం ఇంచార్జిలు, వివిధ మోర్చాల బాధ్యులు, బూత్ కమిటీ అధ్యక్షులు కిన్నెర యాదగిరి, మంగళపల్లి యాకయ్య, గడల శేఖర్, గట్ల భరత్, కాగు నవీన్, గంధం రాజు, సీహెచ్.విజయ్ కుమార్, శ్రీనివాస్ చారి, పప్పుశెట్టి సంతోష్, శీలం శ్రీనాథ్, నడిగడ్డ సందీప్, శ్రీనివాస్, కుమ్మరికుంట్ల శివ, హరీష్, విష్ణు వర్ధన్ చారి, రాజ్ కుమార్, శివసాయి తదితరులు పాల్గొన్నారు.

## చందుపట్ల కీర్తి నివాసంలో..



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హనుమకొండలో తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి-సత్యపాల్ రెడ్డి వారి ఇంటి పైన పార్టీ జెండాను ఎగురవేశారు. అదేవిధంగా భూపాలపల్లి నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులకు, నాయకులకు, ప్రజా ప్రతినిధులకు, బూత్ స్థాయి కార్యకర్తలకు అందరికీ భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు.

## సీకేఎం కళాశాల పరిధిలో..




**వరంగల్ వాయిస్, దేశాయిపేట్ :** భారతీయ జనతా పార్టీ కేంద్ర, రాష్ట్ర నాయకత్వ ఆదేశాల మేరకు దేశం అంతటా పోలింగ్ బూత్ స్థాయిలోని బూతులను సమీక్షిస్తూ టిఫిన్ బైఠక్ కార్యక్రమాన్ని దేశమంతటా నిర్వహించామని ఆదేశించడం జరిగింది. అందుకు అనుగుణంగా సీకేఎం కళాశాల పరిధిలో 22, 23, 24వ బూత్ లలో జరిగిన టిఫిన్ బైఠక్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గ బీజేపీ నాయకుడు డాక్టర్ వన్నాల వెంకటరమణ, డాక్టర్ వన్నాల వెంకటరమణ మాట్లాడుతూ ఈ బైఠక్ లో ముఖ్య ఉద్దేశం పార్టీని పూర్తిస్థాయిలో సమీక్షించి ప్రజలతో మమేకమై పార్టీ బూత్ స్థాయి కార్యకర్త 10 సంవత్సరాల నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వ పాలనలో దేశానికి రాష్ట్రానికి చేసిన సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. ఫిర్ ఎక్ బార్ మోడీ సర్కార్ అనే నినాదంతో ముచ్చటగా మూడోసారి బీజేపీ గెలుపు దిశగా కృషి చేయాల్సిన బాధ్యత అందరి పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వన్నాలతో పాటు తాబేటి వెంకట్ గౌడ్, కాసు శిల్ప, జన్ను సుబ్రహ్మణ్యం, విప్పా సుధాకర్, హనుమంత్ శర్మ, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా కార్యాలయంలో..



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జిల్లా కార్యాలయంలో బీజేపీ జెండాను హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి ఆవిష్కరించారు. టిఫిన్ బైఠక్ కార్యక్రమంలో కార్యకర్తలతో కలిసి రావు పద్మ రెడ్డి అల్పాహారం చేశారు. భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ వేడుకల సందర్భంగా బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అనంతరం జరిగిన టిఫిన్ బైఠక్ కార్యక్రమంలో 31వ డివిజన్ లోని బీజేపీ శ్రేణులు కార్యకర్తలతో కలిసి తమ ఇంటి నుంచి తెచ్చిన టిఫిన్ తిన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రావు అమరేందర్ రెడ్డి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ కందగట్ల సత్యనారాయణ, 31వ డివిజన్ అధ్యక్షుడు కడవేరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జంపాల హరీష్ , మహిళా మోర్చా అధ్యక్షుడు ధనలక్ష్మి, బూత్ అధ్యక్షులు, బూత్ ఇంచార్జిలు బోళ్లేన రాజేష్, బొల్లం శోభన్, కనుకుంట్ల నరేష్, గుండు హరిశంకర్, జండా రమేష్, నార్మట్టా శ్రీనివాస్, నార్మట్టా రాజేష్, లింగాల శేఖర్, వేల్పుల శ్రీధర్, బండి సదానందం, లక్కాకుల గోపి, చిట్యాల రాహుల్, గుజ్జీటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పర్వతగిరిలో..



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** మండలంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అధ్యక్షుడు పార్టీ జెండా పతాక ఆవిష్కరణ చేసి కార్యకర్తలకు శు భాకాంక్షలు తెలియజేశారు. రానున్న రోజుల్లో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం దిగ్విజయంగా మూడోసారి అధికారంలోకి రానున్నట్లు, ఆ దిశగా ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కుడికాల శ్రీధర్, గిరిజన మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వినోద్ కుమార్, యువ మోర్చా మండల అధ్యక్షుడు సంతోష్ కుమార్, రంగు కుమార్, ప్రధాన కార్యదర్శి బత్తిని దేవేందర్, మార్కెట్ మాజీ డైరెక్టర్ పట్టాపురం ఏకాంతం, మధు, రవి, చీమల చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పరకాల పట్టణ కేంద్రంలో..



**వరంగల్ వాయిస్, పరకాల :** పరకాల పట్టణ కేంద్రంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవం బీజేపీ పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి నాయకులతో కలిసి మంగళవారం పార్టీ జెండాను అవిష్కరించారు. ఈ సమావేశంలో 43వ బూత్ అధ్యక్షులు, పరకాల కాంటెస్టెంట్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రధాని నరేంద్రమోదీ చేస్తున్న సబ్కా సాత్ సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్ మంత్రాన్ని సాకారం చేసేందుకు పార్టీ కృషి చేస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో 400 పైచిలుకు ఎంపీ అభ్యర్థులు గెలుస్తారని అందులో పరకాల మొదటి స్థానంలో గెలిచి మన ప్రధాని నరేంద్ర మోడీకి బహుమతిగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా టిఫిన్ బైఠక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య వర్గ సభ్యులు కాచం గురుప్రసాద్, గుజ్జు సత్యనారాయణ రావు, రాష్ట్ర నాయకులు దేవునూరి మేఘనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పీ జయంత్ లాల్, ఎర్రం రామన్న, మాజీ సర్పంచ్ సిరంగి సతీష్, పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్, కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణ చారి, ఉపాధ్యక్షులు సంగ పురుషోత్తం, మిడిదొడ్డి నరేష్, మహిళ మోర్చా అధ్యక్షులు వెలిశెట్టి శారద, కోశాధికారి మంతెన సంతోష్, దంచనాల సత్యనారాయణ, బూత్ అధ్యక్షులు దాసరి వెంకటేశ్వర్లు, పిట్ట కిషోర్, సంగ నరేష్, సాదు ప్రణయ్, దామ సతీష్, లక్క సతీష్, నాయకులు ఆకుల శ్రీధర్, సారంగం నరేష్, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

## మల్హర్‌లో..



**వరంగల్ వాయిస్, మల్హర్ :** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం మండల కేంద్రం తాడిచెర్లలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ మంథని అసెంబ్లీ కన్వీనర్ మల్కా మోహన్ రావు పార్టీ నాయకులతో కలిసి బీజేపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ నాయకులతో టిఫిన్ బైఠక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ముడితనపల్లి ప్రభాకర్, నాయకులు పేరాల రాజేశ్వర్ రావు, బూత్ అధ్యక్షుడు రాగం విజయ్ కుమార్, బండి శ్రీనివాస్, అంగజాల సంజీవ్, తోకల గణేష్, మల్లెవేణి రమేష్, గాదనవేన రాజయ్య, కోట నవీన్, జొన్నల శేరాలు, సమ్మయ్య, చందు, సాయి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## గీసుకొండలో..



**వరంగల్ వాయిస్, గీసుకొండ :** భారతీయ జనతా పార్టీఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, హుజురాబాద్ నియోజకవర్గం ప్రభారి డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం పరకాల నియోజకవర్గం గీసుగొండ మండల కేంద్రంలో జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు బూత్ నెంబర్ 159 లో టిఫిన్ బైఠక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క బూత్ అధ్యక్షుడు కూడా తమ తమ బూత్ లలో 51శాత ఓట్లు బీజేపీ పార్టీకి వచ్చే దిశగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నిమ్మగడ్డ జాన్ విక్రమ్, అసెంబ్లీ కన్వీనర్ ముల్క ప్రసాద్, మొలుగూరి శ్రీనివాస్, కూతురు రాజు, ఆకుల వెంకన్న, కక్కర్ల శ్రీనివాస్, శంకర్రావు, గట్ల భిక్షపతి, కత్తి వెంకటేశ్వర్లు, బాలరాజు, చల్లా రాజు, శ్రీనివాస్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# రైతాంగాన్ని రక్షించుకుందాం..



## 26న వరంగల్ ఉమ్మడి జిల్లా సదస్సు తెలంగాణ రైతు సంఘం

### ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సోమిడి శ్రీనివాస్

**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని అబ్బనికుంట రైతు భవనంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం సోమిడి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఈ నెల 26న జరిగే జిల్లా సదస్సు ప్రచార కరపత్రాన్ని విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రపంచీకరణలో భాగంగా అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచ వాణిజ్య సంస్థల ఆదేశిత విధానాలు, అమలు కారణంగా బహుల జాతి కంపెనీలు, కార్పొరేటర్ గుత్తా పెట్టుబడి దారుల అనుకూల రైతు వ్యతిరేక విధానాలు అమలు చేయడానికి ఏమాత్రం వెనకాడక పోవడం వలన వ్యవసాయ రంగం దీవ్ర సంక్షోభానికి నెట్టి వేయబడుతుంది. ప్రత్యక్షంగాను పరీక్షంగాను నేటికీ 75 శాతం మందికి ఉపాధిని ఇస్తున్న మన వ్యవసాయ రంగం మీదనే ఆధారపడి జీవిస్తున్నారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు మూసివేతతో కోట్లాది మంది ఉద్యోగులు కార్మికులు పని కోల్పోయి బజారున పడ్డారు. ఇంకా, కొంత ఉద్యోగాల అవకాశాలు రాలేదని, నిరుద్యోగం తాండవిస్తూ యువత పెడతారి పడుతున్నారు. దేశ ప్రజలకు ఆహర భద్రత ఉండాలన్న, రైతుల ఆత్మహత్యలు నివారించాలన్న యువతకు పని కల్పించే గ్రామీణ వలసలు తగ్గి, నిరుద్యోగం తీరాలన్నలాభసాటి వ్యవసాయమే పరిష్కారమని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య మాట్లాడుతూ ఈనెల 26న వరంగల్ నగరం అబ్బనికుంటలో రైతు సంఘ భవనంలో నిర్వహిస్తున్న జిల్లా సదస్సుకు ముఖ్య అతిథులుగా రిటైర్డ్ జడ్జి. బి. చంద్రకుమార్ హైకోర్టు విశ్రాంతి నాయమూర్తి, ప్రొఫెసర్.కోదండరాం, తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ, ప్రొఫెసర్. యాదగిర చార్యులు, ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగిస్తారని తెలిపారు. జిల్లా రైతులు రైతు కూలీలు, శ్రేయోభిలాషులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జెండా అంబయ్య, ఊరటి అంశాల్ రెడ్డి, పుచ్చకాయల బుచ్చిరెడ్డి, దామోదర్ రెడ్డి, తోట విజేందర్, సిర్ల రవీందర్, బొల్లు ఎల్లయ్య, కత్తి సుధాకర్, టి ప్రభాకర్, ఆవునూరి రాజు, పాల్గొన్నారు.

## కూలీలకు ఉపాధి కల్పించకపోతే చర్యలు

### జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** కూలీలకు ఉపాధి హామీ పథకం పనులు కల్పించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. శనివారం ఐడీఓసీ కార్యాలయం నుంచి ఉపాధి హామీ పథకం పనులు కల్పనపై ఎంపీడీవోలు, ఎంపీవోలు, టీసీలు, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉపాధి హామీ పథకం పనులకు హాజరవుతున్న కూలీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి తప్పనిసరిగా 100 రోజులు పని దినాలు కల్పించాలన్నారు. ప్రతి గ్రామంలో కనీసం 200 మంది కూలీలకు తగ్గకుండా పనులు కల్పించి రూ.300 వేతనం చెల్లించు విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పనులు కల్పనలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఉపాధి హామీ పథకం పనులు జరిగే స్థలాల వద్ద కూలీలకు త్రాగునీరు, నీడ కోసం షేడ్ నెట్స్, ఎండ దెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని ఆయన సూచించారు. ఉదయం 6 నుంచి 11 గంటల వరకు, అలాగే సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు వాతావరణం చల్లగా ఉన్నప్పుడు పనులు చేపట్టాలని తెలిపారు. కూలీలు వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సూచించారు. కూలి పెరుగుదలకు చేపట్టాల్సిన అంశాలను ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ భవాని శంకర్ ప్రసాద్, జడ్పీ సీఈఓ విజయలక్ష్మి, డీఆర్డీఓ, అదనపు డీఆర్డీఓ, అన్ని మండలాల ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఏపీఎంలు టీఏలు, టీసీలు, ఫీల్డ్ అసిస్టెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## కానూరి వర్ధంతి సభను విజయవంతం చేయండి



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకుడు కామ్రేడ్ కానూరి వెంకటేశ్వరరావు 9వ వర్ధంతి సభ ఏప్రిల్10న బయ్యారంలో జరుగుతుందని, ఈ సభను విజయవంతం చేయాలని అఖిల భారత రైతుకూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా అధ్యక్షుడు సనప పొమ్మయ్య పిలుపునిచ్చారు. శనివారం బయ్యారం మండలం సుద్దరేవులో కానూరి వర్ధంతి సభ పోస్టర్ ను ఆవిష్కరించిన అనంతరం ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోట్ల రామనర్సయ్య సాన్నిహిత్యంతో నక్సల్బరీ ఉద్యమానికి అండగా నిలబడ్డాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు మేకపోతుల నాగేశ్వరరావు, పూనెం లింగన్న, గంగారపు భిక్షపతి, తొగరు కొమరయ్య, పీవైఎల్ రాష్ట్ర నాయకురాలు దనసరి కుమారి, సూర్నపాక రాంబాబు, అచ్చయ్య, పాషా, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీపీపీలో రక్తదాన శిబిరం



**వరంగల్ వాయిస్, గణపురం :** మండలంలోని చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్-వరంగల్ రెడ్ క్రాస్ సొసైటీ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో చీఫ్ ఇంజినీర్ ముస్త్యాల సిద్ధయ్య ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చీఫ్ ఇంజినీర్ ముస్త్యాల సిద్ధయ్య మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల మరొకరి జీవితాన్ని కాపాడడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల సూపరింటెండెంట్ ఇంజినీర్లు పీవీవీ మురళి మోహన్, ఐవీఎల్ కోటేశ్వరరావు స్టేజ్-1, సీహెచ్ ప్రకాష్ స్టేజ్ - 2, రామ్ ముత్యాల రావు సివిల్, జె.రామకృష్ణ కోల్ ప్లాంట్, ఇంజినీర్స్ అసోసియేషన్ నాయకులు, కార్మిక సంఘాల నాయకులు, రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బందిపాల్గొన్నారు.

## వాటర్ రిఫ్రిజిరేటర్ ప్రారంభం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆవరణలో సభ్యులకు ఎండ వేడిమి నుంచి ఉపశమనం కోసం నూతనంగా కొనుగోలు చేసిన ఐరన్ ఎయిర్ కూలర్, చల్లని త్రాగునీటిని అందించటం కోసం వాటర్ రిఫ్రిజిరేటర్ ను గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బొల్ల అమర్, ఉపాధ్యక్షులు గొకారపు శ్యాం, బొడిగె శ్రీను, జాయింట్ సెక్రెటరీలు సంపెట సుధాకర్, పొడిచెట్టి విష్ణువర్ధన్, ఈసీ మెంబర్లు శ్రీకాంత్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం తహసీల్దార్ విజయసాగర్, మున్సిపల్ కమిషనర్ జోనా ప్రారంభించారు. ధాన్యం కొనుగొలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

## బీజేపీలోకి భారీగా చేరికలు



**వరంగల్ వాయిస్, ఐనవోలు :** మండలంలోని వనమాల కనపర్తి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ రిపిక రమేష్, రైతు కోఆర్డినేటర్ మోడెం కృష్ణ మూర్తి, భట్టుపల్లి గ్రామానికి చెందిన మాజీ అత్మ డైరెక్టర్ పూజారి విజయ్ కుమార్ గౌడ్ వీరితో పాటు సుమారు 100కి పైగా పాక్స్ చైర్మన్ ఊకంటి వనం రెడ్డి, మాజీ ఐనవోలు దేవస్థాన చైర్మన్ మజ్జిగ జైపాల్ యాదవ్ అధ్వర్యంలో శనివారం బీజేపీ పార్టీలో చేరారు. వీరికి బీజేపీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అరూరి రమేష్ మాట్లాడుతూ మోదీ నాయకత్వాన్ని బలపరుస్తూ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా తనకు మద్దతు తెలపడానికి ఇంత పెద్ద ఎత్తున బీజేపీలో చేరుతున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో మడ్డి శంకర్, శేఖర్, భాస్కర్, సతీష్, కొంరయ్య, సదానందం, రాజేందర్, రమేష్, సింగంరాపు పుష్ప, రజిత, శిరీష, స్వరూప, సులోచన, స్వాతి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ప్రభారి మురళీధర్ గౌడ్, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ ధర్మారావు, వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, కార్పొరేటర్ గురుమూర్తి శివ, కుమార్, అసెంబ్లీ కన్వీనర్ కేశవ రెడ్డి, అసెంబ్లీ కోకన్వీనర్ బన్న ప్రభాకర్, నాయకులు కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎస్ రద్దుపై రాజకీయ పార్టీలు స్పష్టతనివ్వాలి



**వరంగల్ వాయిస్, మరిపెడ :** దేశవ్యాప్తంగా ఉన్న జాతీయ, ప్రాంతీయ,రాజకీయ పార్టీలు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్) రద్దుపై స్పష్టమైన హామీ ఇచ్చి పాత పెన్షన్ స్కీం( ఓపీఎస్) పునరుద్ధరణపై మేనిఫెస్టోలో చేర్చాలని తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు. అన్ని రాజకీయ పార్టీలు సీపీఎస్ రద్దు, పాత పెన్షన్ పునరుద్ధరణ అంశాన్ని ఎన్నికల మేనిఫెస్టోలో స్పష్టంగా ప్రకటించాలని ఆయన శనివారం ఒక ప్రకటనలో కోరారు. పాత పెన్షన్ విధానం కోసం దేశంలో ఉన్న 84లక్షల మంది సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు తెలంగాణలో 2.30 లక్షల ఉద్యోగ, ఉపాధ్యాయుల కుటుంబాలు వెయ్యి కండ్లతో ఎదురు చూస్తున్నారని తెలిపారు. రాజకీయ పార్టీలు ఈ చట్టంపై నిర్ణయం తీసుకొని మేనిఫెస్టోలో స్పష్టంగా ప్రకటించాలని కోరారు.

## గుర్తు తెలియని వ్యక్తి శవం లభ్యం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** పెద్దమ్మ గడ్డ ఎస్సారెస్పీ కెనాల్ కట్ట పైన ఒక గుర్తు తెలియని వ్యక్తి శవం కనిపించింది. మృతుడు పోలో పేరు గల సిమెంటు రంగు టీ షర్టు, బ్లూ కలర్ లోయర్ పాయింట్ ధరించి ఉన్నాడు. తల జుట్టు పొడవుగా ఉండి గడ్డం, మీసాలు లేవు. చామన ఛాయ రంగులో ఉన్నాడు. వయస్సు 30 నుంచి 35 ఉండి ఐదున్నర అడుగులు ఉంటాడు. వివరాలు తెలిసిన వారు హనుమకొండ ఇన్ స్పెక్టర్ 87126 85113, పోలీస్ స్టేషన్ 87126 85002 నంబర్లకు ఫోన్ చేయగలరని, లేదా సంప్రదించగలరని ఇన్స్పెక్టర్ సతీష్ తెలిపారు.

# అమ్మ ఆదర్శ కమిటీలతో అభివృద్ధి చేసుకోవాలి



## జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**వరంగల్ వాయిస్, గీసుగొండ :** అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పేర్కొన్నారు. శనివారం వరంగల్ జిల్లా గీసుకొండ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జరిగిన మండల స్థాయి అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల అవగాహన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై కమిటీ విధివిధానాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆదర్శ కమిటీలు ఎప్పటికప్పుడు పాఠశాలలను పర్యవేక్షించాలని ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది పాఠశాలలకు హాజరు ఇతర కార్యక్రమాలు సమీక్షించాలన్నారు. గ్రామ సభ్య సమాఖ్య అధ్యక్షురాలు, ఆ గ్రామ పాఠశాలలకు అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ గా, వ్యవహరిస్తారని కన్వీనర్ గా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉంటారన్నారు. వీరికి తోడుగా ప్రతి తరగతికి ముగ్గురు సభ్యులను ఉంటారన్నారు. పాఠశాలలలో మౌలిక వసతులైన త్రాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్ల మరమ్మత్తులు, విద్యుత్ తదితర వసతులతో పాటు శిథిలావస్థలో ఉన్న భవనాలకు మరమ్మతులను గుర్తించి వాటిని చేపట్టి పాఠశాల పునః ప్రారంభానికి ముందే ఎలాంటి సమస్యలు లేకుండా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, ఎంఈఓ సత్యనారాయణ, స్పెషల్ ఆఫీసర్ రవీందర్, అమ్మ ఆదర్శ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జాతీయ మ్యానిఫెస్టోను ఆదరించాలి



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** తెలంగాణ కాంగ్రెస్ మ్యానిఫెస్టో మాదిరిగానే జాతీయ కాంగ్రెస్ మ్యానిఫెస్టోను దేశ ప్రజలు ఆదరిస్తారని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ అన్నారు. శనివారం తుక్కుగూడలో జరిగే జాతీయ మ్యానిఫెస్టో విడుదల కార్యక్రమానికి డోర్నకల్ మండలం నుంచి కాంగ్రెస్ శ్రేణులు తరలి వెళుతున్న సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలో జరుగనున్న ఎంపీ ఎన్నికల్లో అత్యధిక ఎంపీ స్థానాలను కైవసం చేసుకోని రాహూల్ గాంధీని ప్రధానిగా చూడబోతున్నామన్నారు. మానుకోట ఎంపీ అభ్యర్ది బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలన్నారు. మున్సిపల్ చైర్మన్ వీరన్న, వైస్ చైర్మన్ కోటిలింగం, నల్లబెల్లి గోప్పయ్య, ఐలయ్య, హనుమా, మాధ శ్రీనివాస్, నందా, రామా, వెంకటేశ్వర్లు, రెడబోయిన శంకర్, భాస్కర్, సకినాల వెంకన్న, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## చరిత్రలో నిలిచిపోయేలా తుక్కుగూడ సభ



**వరంగల్ వాయిస్, నడికూడ :** తుక్కుగూడ జన జాతర మహాసభ చరిత్రలో నిలిచి పోతుందని నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ అన్నారు. ఈ సభకు రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే పాల్గొని జనజాతర మహాసభ వేదికపై ఇండియా కూటమి మ్యానిఫెస్టో విడుదల చేయుచున్నారని, కాంగ్రెస్ పార్టీ విడుదల చేయబోయే ప్రతి ఒక్క హామీని గ్రామా గ్రామాన తీసుకెళ్లి రెండు లక్షల మెజారిటీ తగ్గకుండా వరంగల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను గెలిపించుకుంటామని అన్నారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి గారు ఆదేశాల మేరకు నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో సుమారుగా 180 మంది బయలుదేరి వెళ్లారు. ఈసారి కార్యకర్తలంతా సమరోత్సవంతో ఉన్నారని, రాబోయే పది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీదే అధికారమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కుడ్ల మల్హల్ రావు, రాయపర్తి ఎంపీటీసీ పర్నెం శ్రీలత- మల్లారెడ్డి, ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచులు, నడికూడ మండల కాంగ్రెస్ కమిటీ నాయకులు, సీనియర్ నాయకులు, వివిధ గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు, బూత్ సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకులుపాల్గొన్నారు.

## తక్కుకూడ సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



**వరంగల్ వాయిస్, పరకాల :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, టీపీసీసీ అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి నిర్వహించ తలపెట్టిన "జనజాతర" సభకు పరకాల నియోజకవర్గం శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో పరకాల పట్టణం నుంచి నాలుగు బస్సుల్లో సుమారు రెండు వందల మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ తీసుకెళ్లారు. హైదరాబాద్ తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ నిర్వహించ తలపెట్టిన జనజాతర సభలో ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ హాజరై ఐదు గ్యారంటీలతో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల మ్యానిఫెస్టో రిలీజ్ చేయనున్నారు. ఈ జన జాతరకు ముఖ్య అతిథిలుగా మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి, కాంగ్రెస్ పార్టీ పరకాల పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణలు కలిసి జెండా ఊపి ప్రారంభించారు. పరకాల పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటరు నమోదుపై అవగాహన



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లాలో విస్తృతంగా ఓటరు నమోదు ఓటరు అవగాహన కార్యక్రమాలు, స్వీప్ నోడల్ అధికారి, జినుగు మరియన్న, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాలు, తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి సూచనల మేరకు పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో చైతన్యవంతమైన ప్రజాస్వామ్యం కోసం ఓటు హక్కు నమోదు-ఓటు హక్కు వినియోగం, తెలంగాణ ఓటరు సంకల్ప పత్రం ప్రతిజ్ఞ, కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో కాలేజీలు, హాస్టల్స్, కాలనీలు, తదితర ప్రజలు అధికంగా ఉన్న ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే నేడు మహబూబాబాద్ పట్టణంలోని తహసీల్దార్ కూడలిలో మహిళా స్వయం సహాయక సంఘాలతో ర్యాలీ నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో వ్యవసాయ విస్తరణ అధికారుల సమావేశంలో తెలంగాణ ఓటరు సంకల్ప పత్రం ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకుని ఓటు హక్కును పక్కాగా వినియోగించుకోవాలని స్వీప్ నోడల్ అధికారి మరియన్న కోరారు. ఈ ప్రతిజ్ఞ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై మేనేజర్ కృష్ణవేణి, డీఎస్ఓ, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డీఎంహెచ్ఓ డాక్టర్ కళావతి బాయ్ అధ్యక్షత వహించి మాట్లాడారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ 'ఆరోగ్యం' అనే పదానికి 'వ్యాధి లేదా అంగ వైకల్యం లేకపోవడమే కాకుండా సంపూర్ణ శారీరక, మానసిక, సామాజిక స్వస్థతను కలిగి ఉండే స్థితిగా నిర్వచించిందని పేర్కొన్నారు. 'ఇందులో కేవలం శారీరక ఆరోగ్యం గురించి మాత్రమే మనం ఆసక్తి చూపుతాము కానీ, మరో రెండు ముఖ్యాంశాలయిన మానసిక, సామాజిక స్థితులను గురించి పెద్దగా పట్టించుకోవడం లేదనే చెప్పాలన్నారు. ఈ సంవత్సరపు నినాదం 'మన ఆరోగ్యం - మన హక్కు' గురించి చర్చించే ముందు ప్రపంచ ఆరోగ్య సంస్థ తీసుకున్న ఈ అద్భుత నిర్ణయం గురించి తెలుసుకోవాలన్నారు. అదే 1978 అల్మా-అటా '2000 సం.నాటికి - 'అందరికి ఆరోగ్యం' అనే ఈ డిక్లరేషన్ ప్రజారోగ్య తీరుతెన్నులను మార్చింది. వ్యాధి చికిత్స నుంచి నివారణకు, నివారణ నుంచి సంపూర్ణ స్వస్థత వైపు ప్రపంచ ఆరోగ్య రంగాన్ని చూసేలా చేసింది. ఇందులో ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ భావనలను విశదీకరించిందని, ఈ ప్రపంచంలో ప్రతీ మానవుడికి మంచి ఆరోగ్యం పొందే హక్కు ఉందని, మనిషికి కావలసిన కనీస అరోగ్య అవసరాలైన స్వచ్ఛమైన గాలి, పరిశుభ్రమైన నీరు, పోషకాలతో కూడిన ఆహారాన్ని, ఈ యుద్ధాలు, విధ్వంసం, శిలాజ ఇంధన వినియోగం, అవసరాన్ని మించిన ఎరువుల వినియోగం ప్రజల ఆరోగ్యాన్ని హరిస్తున్నాయి. ఈ ఆరోగ్య హక్కుకు భంగం కలిగించే ప్రత్యక్ష, పరోక్ష కారకాల నుంచి మానవుడికి స్వేచ్ఛ లభించినప్పుడే అతడికి 'ఆరోగ్యహక్కు' సాకారమవుమందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అంబరీష, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ బిందుశ్రీ, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ శ్రవణ్ కుమార్, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, సీహెచ్ఓ కృష్ణార్జున రావు, హెల్త్ ఎడ్యుకేటర్ పురుషోత్తం, గీత, పీహెచ్ఎన్ కావేటి మంగమ్మ, ఆఫీసు సూపరింటెండెంట్ రవికుమార్, టీబీ ప్రోగ్రాం మేనేజర్ నీలిమ శ్వేత, అశోక్, ఎన్హెచ్ఎం డీపీఓ రుక్మొద్దీన్, డీడీడిఎం సౌమిత్, రాజకుమార్, అరుణ్, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## సీతారాం నాయక్‌కు వాకర్స్ మద్దతు



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి, మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాం నాయక్ కు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని మహబూబాబాద్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. శనివారం ఉదయం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు సీతారాం నాయక్ ను ఆహ్వానించి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని తెలిపారు. గతంలో సీతారాం నాయక్ చేసిన అభివృద్ధి ఎల్ఈడీ లైట్స్, రోడ్లు, డ్రెస్సింగ్ చేంజ్ రూం తదితర అభివృద్దే ఉంది తప్ప, మరే ఇతర నాయకులు చేసిన అభివృద్ధి కనపడటం లేదన్నారు. తప్పకుండా బీజేపీకి ఓటు వేసి అత్యధిక మెజారిటీ గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెబ్ సీరిస్‌లోకి సంజయ్ లీలా భన్సాలి

# హీరామండి

బాలీవుడ్ దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. దేవదాస్, గంగూబాయి కతియావాడి, బాజీరావ్ మస్తానీ, రామ్ లీలా వంటి చిత్రాలతో బాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. పీరియాడిక్ డ్రామా, యాక్షన్ ఎంటర్‌టైనర్, ప్రేమకథలు ఇలా జానర్ ఏదైనా కానీ తనదైన చిత్రాలతో ప్రేక్షకులను మెప్పిస్తుంటాడు. అయితే భన్సాలీ మొదటిసారిగా నిర్మాతగా మారి ఒక వెబ్ సిరీస్ తెరకెక్కిస్తున్నారు. ఈ సిరీస్‌తోనే డిజిటల్ ప్లాట్ ఫామ్‌లోకి అడుగు పెడుతున్నారు భన్సాలీ. ఇక ఈ వెబ్ సిరీస్ పేరు హీరామండి: ది డైమండ్ బజార్ ఈ చిత్రానికి భన్సాలీతో పాటు విభు పూరి, మితాక్షర కుమార్ సంయుక్తంగా దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేయగా. ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ వెబ్ సిరీస్‌కు సంబంధించి స్ట్రీమింగ్ తేదీని నిర్వహాకులు అనౌన్స్ చేశారు. ఈ సిరీస్‌ను 2024 మే 01 నుంచి ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ప్రీమియర్ కానుంది. ఈ సిరీస్ కథ విషయానికి వస్తే.. ఇండిపెండెన్స్‌కు ముందు పాకిస్తాన్ లాహోర్‌లో ఉన్న వేశ్యల జీవితాల ఆధారంగా ఈ సిరీస్ రానున్నట్లు తెలుస్తుంది.




## 11న గీతాంజలి మళ్లీ వచ్చింది..




2014లో కామెడీ అండ్ హార్రర్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన సూపర్ హిట్ చిత్రం 'గీతాంజలి'. భయపెడుతూనే ప్రేక్షకుల్ని కడుపుబ్బా నవ్వించి బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు రాబట్టింది. అయితే ఈ సినిమాకు కొనసాగింపుగా ప్రస్తుతం 'గీతాంజలి మళ్లీ వచ్చింది' అనే చిత్రం రానున్న విషయం తెలిసిందే. శివ తుర్లపాటి దర్శకత్వం వహిస్తున్న ఈ పాన్ ఇండియా సినిమాని కోన ఫిల్మ్ కార్పొరేషన్, ఎంవీవీ సినిమా సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. టైటిల్ పాత్రను అంజలి పోషిస్తుండగా.. శ్రీనివాస్ రెడ్డి, సత్యం రాజేశ్, అలీ తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం ఏప్రిల్ 11 రంజాన్ కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఒక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో ప్రమోషన్స్ షూరు చేసింది చిత్రయూనిట్. ఈ క్రమంలోనే తాజాగా ఈ చిత్రం సెన్సార్ పూర్తి చేసుకుంది. సెన్సార్ బోర్డు సభ్యులు ఈ సినిమాకు యు/ఏ సర్టిఫికేట్‌ను జారీ చేశారు. ఇక రన్‌టైం విషయానికి వస్తే.. ఈ మూవీ 2 గంటల 20 నిమిషాలు ఉన్నట్లు తెలుస్తుంది. కోన వెంకట్ కథ, స్క్రీన్ ప్లేను అందిస్తుండగా.. ప్రవీణ్ లక్కరాజు ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నాడు. గీతాంజలి' సినిమా ఎక్కడ ముగిసిందో.. అక్కడి నుంచే ఈ సీక్వెల్ మొదలవుతుందని టీజర్, ట్రైలర్‌లు చూస్తే అర్థమవుతుంది.

# స్టార్ హీరోల పోటీ

### జూన్‌లో విడుదల కానున్న ముగ్గురి చిత్రాలు

బాక్సాఫీస్ వద్ద స్టార్ హీరోలు ఒకే నెలలో పోటీ పడితే ఎలా ఉంటుంది. మూవీ లవర్స్, అభిమానులకు మాత్రం పండగే అని చెప్పొచ్చు. అలాంటి విజువల్ ఫీస్ట్ త్వరలోనే ఉండబోతుందని కోలీవుడ్ సర్కిల్ సమాచారం. త్వరలోనే ముగ్గురు స్టార్ హీరోలు ఒకేసారి బరిలో దిగబోతున్నారని తాజా అప్‌డేట్స్ నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. విక్రమ్, ధనుష్, కమల్ హాసన్. ఈ ముగ్గురూ బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్టులతో బిజీగా ఉన్న వారే కావడం విశేషం. కాగా వీటిలో ఒకటి లెజెండరీ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఇండియన్ 2 కమల్‌హాసన్ టైటిల్ రోల్‌లో నటిస్తున్నాడు. ఈ చిత్రాన్ని జూన్ 13 లేదా 14న విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారని ఓ వార్త ఇప్పటికే ఆన్‌లైన్‌లో వైరల్ అవుతోంది. మరోవైపు విక్రమ్ నటిస్తున్న ప్రాజెక్టుల్లో ఒకటి తంగలాన్ కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కిస్తోన్న ఈ చిత్రంలో మలబార్ సోయగం మాళవిక మోహనన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రాన్ని కూడా జూన్‌లో రిలీజ్ చేసేందుకు ఎ÷-లాన్ చేస్తున్నారని ఇన్‌సైడ్ టాక్. కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ ప్రస్తుతం వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి ధనుష్ స్వీయ దర్శకత్వంలో నటిస్తున్న రాయన్ డీ50వ గా వస్తున్న ఈ చిత్రం నుంచి ధనుష్ గుండుతో మెడలో రుద్రాక్షమాల వేసుకొని కనిపిస్తున్న లుక్‌తోపాటు మరో లుక్ విడుదల చేయగా.. టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగ్రా నిలుస్తున్నాడు. ఈ మూవీని జూన్ 7న విడుదలకు సన్నాహాలు కొనసాగిస్తున్నారు. ఒకవేళ ఇదే నిజమైతే బాక్సాఫీస్ వద్ద క్రేజీ పోరు చాలా ఆసక్తికరంగా మారనుందడంలో ఎలాంటి సందేహం లేదు.




# బన్నీ సినిమాలో ఛాన్స్

టాలీవుడ్ స్టార్ యాంకర్ శ్రీముఖి బంపర్ ఆఫర్ కొట్టేసిందని టాక్. టీవీ రంగంలో యాంకర్‌గా క్షణం తీరిక లేకుండా గడుపుతూనే సినిమాల్లో అవకాశం దొరికినప్పుడల్లా సెలెక్టివ్ క్యారెక్టర్స్ చేస్తూ మెప్పిస్తోంది. తాజాగా ఆమె మరో క్రేజీ ఆఫర్ కొట్టేసిందని వార్తలొస్తున్నాయి. పాన్ ఇండియా హీరో సినిమాలో అవకాశం దక్కించుకుందని ప్రస్తుతం టాలీవుడ్‌లో టాక్ నడుస్తోంది. అల్లు అర్జున్ అట్లీ కాంబోలో పాన్ ఇండియా సినిమా తెరకెక్కనుందని, బన్నీ పుట్టినరోజు సందర్భంగా ఏప్రిల్ 8న అధికారికంగా ప్రకటన వస్తుందని ప్రచారం జరుగుతుంది. ఈ పాజెక్ట్‌లో శ్రీముఖి నటించనున్నట్లు సమాచారం. ఇందులో బన్నీకి చెల్లెలిగా ఆమె కనిపించనుందని టాక్. ఇప్పటికే వీరిద్దరూ త్రివిక్రమ్ డైరెక్షన్‌లో వచ్చిన ?జులాయి'లో నటించి ఆకట్టుకున్నారు. ఇప్పుడు మరోసారి వెండితెరపై కనిపించనున్నారని ప్రచారం గట్టిగా జరుగుతోంది.



శనివారం 06, ఏప్రిల్ 2024
www.warangalvoice.net



# రైతుల పక్షాన పోరాడుతాం

**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

**బీఆర్ఎస్ రైతు దీక్ష విజయవంతం**

**నియోజకవరాల్లో స్తంభించిన రాకపోకలు**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** కాంగ్రెస్ పాలనలో రైతులకు జరుగుతున్న అన్యాయాలను ఎండగట్టడంతోపాటు, వారి పక్షాన నిలిచి పోరాడుతామని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హామీ ఇచ్చారు. పాలకుర్తి మండల కేంద్రంలోని చౌరస్తాలో నియోజకవర్గ బీఆర్ ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, రైతులు, పార్టీ శ్రేణులు నిర్వహించిన రైతు దీక్షలో ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన విధంగా వరి ధాన్యం పంటకు క్వింటాకు మద్దత్తు ధర కంటే రూ.500 బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతుకు ఎకరాకు రూ.25వేలు, రూ. 2లక్షల రైతు రుణమాఫీ వెంటనే చేపట్టాలన్నారు. రైతు ఏడ్చిన రాజ్యం..ఎద్దు ఏడ్చిన ఎవుసం బాగుపడదని పెద్దలు చెప్పిన మాటలు అక్షరాల నిజం అన్నారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక రైతు మొఖంలో ఆనందం ఆవిరైపోయిందన్నారు. సాగునీరు, నాణ్యమైన కరెంట్, పంట పెట్టుబడి లేక రైతులు కన్నీళ్లు పెడుతున్నారన్నారు. రైతుకు చేతి నిండా పని.. కంటి నిండ నిద్ర ఉండేలా కేసీఆర్ చేస్తే.. పంట వేసుకునే పరిస్థితి లేక ధర్నాలు, నిరసనలు చేసే పరిస్థితి నేడు నెలకొందన్నారు. రాత్రి పూట మోటార్లు పెట్టేటట్టు చేసి నిద్ర కరవు చేస్తున్నాడని విమర్శించారు. ఎన్నికలకు ముందు కేసీఆర్ చెప్పింది చెప్పినట్లే ఇప్పుడు జరుగుతోందన్నారు. కాంగ్రెస్ వస్తే ఆత్మహత్యలు, ఇన్వర్టర్లు, జనరేటర్లు, కాలిపోయే మోటార్లు, పేలిపోయే ట్రాన్స్ ఫార్మర్లు, ఎరువుల బాధలు, మద్దతు ధర లేక నష్టాలు, అప్పులు, మిత్తిలు తప్పవని కేసీఆర్ చెప్పింది ఇప్పుడు దృశ్యరూపంగా కనిపిస్తోందన్నారు. రైతు దీక్షలో పాల్గొన్న అనంతరం పార్టీ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఎల్ ఈడీ స్క్రీన్ మీద రేవంత్ రెడ్డి మాట్లాడిన హామీల వీడియోలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి పార్టీ ముఖ్య నాయకులు, రైతులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**వర్ధన్నపేటలో..**

పంట నష్టపోయి ఆత్మహత్య చేసుకున్న రైతులకు రూ.25 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ డిమాండ్ చేశారు. శనివారం వర్ధన్నపేట మండల కేంద్రంలో నిర్వహించిన రైతు ధర్నా కార్యక్రమంలో దాస్యం వినయ్ భాస్కర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పండించిన పంట క్వింటాల్‌కు బోనస్ రూ.500 ప్రకటించే వరకు కొట్లాడుతామన్నారు. కాంగ్రెస్ రైతుల పాలిట శాపంలా మారిందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రలు చేస్తూ... కాంగ్రెస్ కృత్రిమ కరువు సృష్టిస్తోందన్నారు. పదేళ్లు సమర్థవంతంగా కేసీఆర్ పాలించి కరువు ఛాయలను దగ్గరకు రానివ్వలేదన్నారు. నేడు కాంగ్రెస్ నాయకులకు పరిపాలన చేతగాక నాలుగు నెలల్లోనే రాష్ట్రమంతటా కరువు విలయతాండవం చేస్తోందన్నారు. రైతులు అడగకుండానే రైతుబంధు, నాణ్యమైన కరెంట్, మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు, ఎరువుల బాధ మాయం, రుణమాఫీ ఇది కేసీఆర్ ట్రాక్ రికార్డ్ అని గుర్తు చేశారు. రైతులు రోడ్డెక్కి ధర్నాలు, నిరసనలు చేసినా నో రైతుభరోసా, శంకరగిరి మాన్యాలు పట్టిన బోనస్. కరెంట్ కోతలు, ఎరువుల బాధలు, బ్యాంకర్ల దబాయింపులు ఇది కాంగ్రెస్ పాలన ప్రత్యేకత అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీని మోసం చేసి వెళ్లిపోయిన వారికి బుద్ధి చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, వర్ధన్నపేట మండల నాయకులు, పశ్చిమ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహారాష్ట్ర అడవుల్లోకి గజరాజు

**మంత్రి కొండా సురేఖ**



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** గత నాలుగు రోజులుగా కుమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రజలను భయాందోళనలకు గురిచేసి, ఇద్దరి మరణానికి కారణమైన ఏనుగును తిరిగి మహారాష్ట్ర అడవుల్లోకి మళ్ళించడంలో తెలంగాణ అటవీ శాఖ చేపట్టిన చర్యలు ఫలించాయని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ అన్నారు. అటవీ శాఖ అధికారులు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి, అనుక్షణం అప్రమత్తతో వ్యవహరిస్తూ, ఏనుగు జాడను కనిపెట్టుకుంటూ సురక్షితంగా మళ్ళించడంలో సమన్వయంతో వ్యవహరించారని మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఏనుగు మహారాష్ట్ర అడవుల్లో నుంచి తెలంగాణలోకి ప్రవేశించడం ఇదే మొదటిసారి అన్నారు. భవిష్యత్ లో ఇలాంటి సంఘటనలు జరిగితే అనుసరించాల్సిన కార్యాచరణ విషయంలో కచ్చితమైన ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని మంత్రి అటవీ శాఖ అధికారులను ఆదేశించారు.

# జనజాతర సక్సెస్

**భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు**

**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** కేంద్రంలో అధికార పగ్గాలు చేపట్టాలని ఉవ్విళ్లూరుతున్న కాంగ్రెస్ తెలంగాణ నుంచి లోక్‌సభ ఎన్నికల సమరశంఖాన్ని పూరించింది. తుక్కుగూడ నుంచి జనజాతర సభ ద్వారా ప్రచారానికి శ్రీకారం చుట్టింది. కేంద్రంలో ప్రకటించిన మేనిఫెస్టో తెలుగు ప్రతిని రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి ఈ సభలో విడుదల చేశారు. రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో జన జాతర పేరిట నిర్వహించిన భారీ బహిరంగ సభ దీనికి వేదిక అయింది. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భారీగా కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు తరలిరావడంతో జనజాతర సభ విజయవంతమైంది.

# ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు



**వరంగల్ వాయిస్, శాయంపేట :** హనుమకొండ జిల్లా శాయంపేట మండల పరిధిలోని జోగంపల్లి గ్రామంలో గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు నిర్వహించారు. సంవత్సరానికి ఒకసారి పెద్దమ్మతల్లి బోనాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని గ్రామ ముదిరాజ్ కులాస్తులు తెలిపారు. మెపా అధ్యక్షులు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్ విచ్చేసి పెద్దమ్మతల్లిని దర్శించుకుని పూజలో పాల్గొని పెద్దమ్మ తల్లి ఆశీస్సులను పొందారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర కోశాధికారి పెండెం మధుసూదన్ ముదిరాజ్, భూపాలపల్లి జిల్లా మెపా ప్రధాన కార్యదర్శి కౌటం రమేష్ ముదిరాజ్, మెపా సభ్యులు కొత్తగట్టు కృష్ణస్వామి ముదిరాజ్, తాళ్ళ రవి ముదిరాజ్, గ్రామ ముదిరాజ్ సంఘ పెద్ద మనుషులు మారబోయిన సాంబయ్య, కౌటం లక్ష్మీనారాయణ, పల్లె బోయిన భాస్కర్, లక్కం అశోక్, కౌటం బాబు, కౌటం రాజేందర్, కౌటం ప్రభాకర్, పల్లబోయిన రఘు, మారబోయిన భిక్షపతి, మారబోయిన లక్ష్మీపతి, మారబోయిన అశోక్ , బుస శ్రీనివాస్, బుస వెంకటేష్, మారబోయిన ప్రభాకర్, మారబోయిన, భాస్కర్, ఏదుల రాంబాబు, ఏదుల మనోహర్, ఏదుల ఆగయ్య, కౌటం రవి, కౌటం గణేష్, కౌటం ప్రభాకర్, ఈరబోయిన సదయ్య, చెక్క కొమురెల్లి, మూడేడ్ల విజేందర్, గ్రామ ముదిరాజ్ కులాస్థులు పాల్గొన్నారు.

# తుక్కుగూడకు కాంగ్రెస్ శ్రేణులు

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ:** కొండా దంపతుల నాయకత్వంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు వివిధ బస్సులు, కార్లలో భారీగా సంఖ్యలో తరలి వెళ్లారు. టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ ఆధ్వర్యంలో జెండా ఊపి వెంకట్రామా టాకీస్ నుంచి బస్సును ప్రారంభించారు.

**తొర్రూరులో..**

కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడీ, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశ్వశ్విని రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ గడ్డపై జాతీయ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఎన్నికల మేని పోస్ట్ ప్రకటించేందుకు తుక్కుగూడలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన జన జాతర బహిరంగ సభకు తొర్రూరు మండలం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మాజీ టీపీసీసీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు హనుమాండ్ల తిరుపతిరెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వచ్చిన హామీలను అమలు చేసి తీరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అనుమాండ్ల నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు పెదగాని సోమయ్య, నాయకులు చిత్తలూరు శ్రీనివాస్ గౌడ్,మెరుగు మల్లేశం గౌడ్,నరేందర్ రెడ్డి, సోమిరెడ్డి,వల్లపు యాకయ్య, ఇమ్మడి శ్రీనివాస్, సతీష్,రోహిత్, పూల నాయక్, సురేందర్, గోపి నాయక్ పాల్గొన్నారు.





EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com